

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 21, జూలై 2025 పేజీలు - 8


# పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్

## ఇంటింటికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో మార్నింగ్ వాక్‌లో ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి, ప్రజలకు ఏమైనా ఇబ్బందులు, ప్రభుత్వ పథకాల అమలు తదితర విషయాల గురించి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పరిశీలించారు. ఆదివారం ఉదయం మండల కేంద్రంలో 45 ఇండ్లకు గాను సుమారు 42 ముగ్గుపోసి నిర్మాణ దశలో ఉన్నాయి పునాది, బేస్మెంట్ లెవెలం, లెంటల్ లెవెల్ పనులు ఎలా జరుగుతున్నాయి, నిర్మాణ సామాగ్రి, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల నెరవేరాలనే లక్ష్యంతో ఉందని, ఈ ప్రభుత్వం పేదల ప్రజల ప్రభుత్వం అని గత ప్రభుత్వాలు ఎన్ని ఇండ్లు కట్టారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి దఫా బిల్లు వచ్చే వరకు కూడా కట్టలేని పరిస్థితి ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా ఒక లక్ష లోన్లు మంజూరు చేస్తే మొదటి దఫా బెస్మెంట్ లెవల్ బిల్లు రాగానే 2లక్షల రూపాయలు కట్టేటట్లుగా మహిళా సంఘాలు ఇందిరమ్మ లబ్ధిదారులకు చేయూతగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రతిపక్షాలు పది సంవత్సరాలు చేయని పనులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల్లో చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి రైతన్నలకు లక్ష కోట్ల బెనిఫిట్ చేసి మహిళలను లక్షాధికారులుగా చేసే విధంగా గత ప్రభుత్వం మహిళలకు 3వేల కోట్లు బకాయి పెడితే మా ప్రభుత్వం వచ్చాక 900 కోట్లు విడుదల చేశామన్నారు. మహిళల ఉపాధి కొరకు సంఘాలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ పలకల యూనిట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంక్‌లు నిర్మించి మహిళలకు ఉపాధినిస్తున్నామని వివరించారు. నిరుద్యోగులను గత ప్రభుత్వం పూర్తిగా ఉద్యోగాలు కల్పించకుండా మర్చి పోతే మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 60వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఈ ఏడాది చివరి నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు ఇండ్లు ఇయ్యలే, రేషన్ కార్డులు ఇయ్యలే, రైతు రుణమాఫీ ఇయ్యలే, మా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధముగా రుణమాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాష్ట్రంలో ఏ నిరుపేద ప్రజలైన దొడ్డు రకం బియ్యం తినకూడదని రేషన్ షాపులో అందరికి సన్నబియ్యం పథకం అంది స్తున్నామని చెప్పారు. ఆలేరు నియోజక వర్గం 5600 కొత్త రేషన్ కార్డులు, 15690 యూనిట్లు చేర్పుల జాబితా సుమారు మొత్తంగా 40వేల మంది కొత్తగా సన్న బియ్యం తింటున్నారని, ఇల్లు కట్టుకోలేని మరీ పేదవారికి బీర్ల ఫౌండేషన్ తరపున 50 బస్తాల సిమెంట్ ఇస్తున్నామని ప్రకటించారు. ఆత్మ కూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అయినా కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డికి, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ నాయకులు, ఓబిసి సెల్ నాయకులు, మండల తాజా మాజీ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ నాయకులు, మండల నాయకులు, దేవాలయ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ స్వామివారికి ఘనంగా తిరువీధి ఉత్సవ సేవ



**భువనగిరి జిల్లా బ్యూరో**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య సంస్థకు అండగా ఉంటాం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



వివరాలు 4లో

# 43 మందికి ఉచిత శస్త్ర చికిత్స

## ఆదిత్య హాస్పిటల్, హాలియా లైన్స్ క్లబ్, నల్లగొండ రివర్ నిమ్స్ సహకారంతో



హాలియా, మేజర్‌న్యూస్ : నిరుపేద ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి అన్నారు, ఆదిత్య హాస్పిటల్‌లో హాలియా లైన్స్ క్లబ్ నల్లగొండ రివర్ నిమ్స్ హాస్పిటల్ ఆర్కే గ్యాస్ట్రో సైక్తంగా ఏర్పాటు చేసిన గ్యాస్ లివర్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ హాలియా పరిసర ప్రాంతాలలో నిరుపేదలకు మెరుగైన వైద్యం సేవలు అందించేందుకు, వీరమల్లు శ్రీనివాస్, నూకల రవీందర్ రెడ్డి అధ్యక్షులు నిర్వహిస్తున్న చొరవ ప్రశంసనీయమన్నారు, 750 మందికి పరీక్షలు చేయగా 43 మందికి గుర్తించి ఉచితంగా శాస్త్ర చికిత్సలు డాక్టర్లు ఎంపిక చేసుకొని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో హాలియా సీఐ సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, లైన్స్ క్లబ్ కార్యదర్శి సక్రనాయక్, సభ్యులు పి బాలకృష్ణ, ఎన్.లక్ష్మారెడ్డి, లింగయ్య, కృష్ణమూర్తి వెంకట్ రెడ్డి, రేపాల వెంకన్న, రాంబాబు, శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునే వారికి

వారికున్న ఇంటి స్థలాలలోనే

# ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలి

### సిపిఐ బంటు వెంకటేశ్వర్లు




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మిర్యాలగూడ సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ప్రతిపాదించిన ఇంటి స్థలంలో ఇండ్లు నిర్మాణం చేయాలని ప్రభుత్వ అధికారులు చెప్పటం జరుగుతుంది. ఇండ్లు శాంక్షన్ అయిన వారిలో చాలామందికి ఇంటి స్థలం తక్కువ ఉండటం వలన నిర్మాణం చేయలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వారి దగ్గర ఉన్నటువంటి ఇంటి స్థలంలో నిర్మాణాలు చేసుకొనేటందుకు ప్రభుత్వ అధికారులు పర్మిషన్ ఇవ్వాలని వారన్నారు. గతంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినప్పుడు వారికున్న స్థలాల్లోలని ఇల్లు నిర్మాణం కొరకు పర్మిషన్ ఇచ్చినారని ఇప్పుడు కూడా అదే స్థాయిలో ఆలోచించి కట్టుకునే వాళ్లందరికీ పర్మిషన్ ఇవ్వాలని వారన్నారు గతంలో ప్రభుత్వం కూడా 90 గజాలు ఇంటి స్థలాలు ఇచ్చిందని దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఇండ్లు నిర్మాణం చేసుకునేవారికి వారికున్న ఇంటి స్థలంలో అవకాశం కల్పించాలని వారు అన్నారు. అదేవిధంగా నాగార్జునసాగర్‌లో 565 అడుగులు నీరు వచ్చినాయి కాబట్టి వెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేయాలని వారన్నారు ఎడమ కాలువకు అక్కడక్కడ లైనింగ్ పనులు చేస్తున్నారు. కాబట్టి పనులను వెంటనే పూర్తి చేసి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శిలు అంజన్న పెల్లి రామలింగం జిల్లా యాదగిరి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు దాసర్ల దుర్గమ్మ ఎర్రబోతు పద్మ డిహెచ్పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి వల్లంపట్ల వెంకన్న మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు కార్యకర్తలు, నాయకులే బలం

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు, నాయకులే బలమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ముత్తిరెడ్డి గ్రామంలోని బిక్షపతి నివాసానికి వెళ్ళి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆపదలో ఉంటే తనవంతు బాధ్యతగా ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, ఒర్సు యాదగిరి, కొమ్మగాని బిక్షపతి, బొడిగె కిష్టయ్య, బచ్చె రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, బొడిగె మధు, బచ్చె లింగస్వామి, వల్లపు దుర్గేష్, గంధమల్ల చంద్రయ్య, పీట్ల అంజయ్య, గండికోట దుర్గయ్య పాల్గొన్నారు.



# ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

### చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్ఐ ఎం.రామ్మూర్తి తెలిపారు. శనివారం రాత్రి పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నసర్లపల్లి గ్రామం హైవేపై ట్రాక్టర్లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు




రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తాలో ఆదివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాల తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య,పట్టణ అధ్యక్షులు బేడిదే వీరేశం, ఎడ్ల రాంరెడ్డి, చెరుకు కనకయ్య, సోమలింగం, మోత్కుపల్లి నవీన్, పాండవులు బిక్షపతి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గంధమల్ల సురేష్, ఎమ్మ భాస్కర్, తాడూరి రవి, గజ్జల రాజు, వరిమాడ్ల బాలకృష్ణ, మోత్కుపల్లి బాలకృష్ణ, తుమ్మ ప్రశాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూరు :** అన్ని ధానాలలో కన్నా అన్నదానం కార్యక్రమం గొప్పదని కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం అన్నారు. ఆదివారం ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కోక బి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు దేవాలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 100 మంది భక్తులకు అన్నం ప్యాకెట్లు అందించారు. నిరుపేదలకు ఏలాంటి ఇబ్బందులు వచ్చిన తమ ఫౌండేషన్ ముందుండి తమ శాయశక్తుల మేరకు సహాయ సహకా రాలు అందిస్తామని బిక్షం అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపినట్లు బిక్షం తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చుక్క సోమన్న, చుక్క సోని, కోక రేణుక, గణేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లును పరామర్శించిన డీఎస్పీలు




మోత్కూర్, మేజర్‌న్యూస్ : సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి కిష్టమ్మ ఇటీవల మృతి చెందగా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను డిఎస్ పి లు కడారు వెంకటరెడ్డి, వేముల భాస్కర్ గౌడ్‌లు స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కిష్టమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గూదే మధుసూదన్ యాదవ్, తీగల శ్రీధర్ గౌడ్, కోటయ్య, మర్రి ఆనందం, సీనియర్ జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

### స్వామివారిని దర్శించుకున్న శరత్ ఐఏఎస్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ సాధారణం ఆదివారం సెలవు రోజు అయినా హైదరాబాదులో బోనాల పండగ సందర్భంగా స్వామి వారి ఆలయానికి భక్తులు సాధారణంగా విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి సాధారణం. క్యూ లైన్లో భక్తులు బారులు తీరారు. ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు అరగంట సమయం పడుతుంది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. నిత్యా కల్యాణం, లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి సాధారణంగా నెలకొంది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న శరత్ ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రైబల్ వెల్ఫేర్ తెలంగాణ వీరికి ఆలయ ఈవో వెంకటరావు ఐఏఎస్ వీరి ఆధ్వర్యంలో దర్శన ఏర్పాట్లు గావించి, వేద మండపంలో, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేశారు.

# పంగ వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీకి చెందిన పంగా వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా మరణించడంతో నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, త్రిపురారం మండలం పార్టీ అధ్యక్షులు బుచ్చి రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, పి.బి.శ్రీనివాస్, బూడిద గోవిందు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

# గీత వృత్తిలో ఉపాధి కల్పించి ప్రమాద నివారణకు చర్యలు తీసుకోండి

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు

చండూర్, మేజర్‌న్యూస్ : లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి వృత్తిలో ప్రమాదాలు నివారించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, చౌగాని సీతారాములు, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని శీలా అనసూర్య శంకర్రావు ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభలకు కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు చాపల మారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. గీత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. బడా పెట్టుబడిదారులు తయారు చేస్తున్న లిక్కర్లు, కోకో కోలా లాంటి శీతల పానీయాల వల్ల కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తే ఈ పానియాల వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖజానా నింపుకోవడానికి ప్రోత్సహిస్తున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న మాట్లాడుతూ కొంతమంది వ్యాపారులు కల్లు కల్తీ చేస్తున్నారనే నేపంతో కల్లు పైనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య కిట్లు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, నల్లగొండ జిల్లాలోనే నీరా, తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని, నీరా కేఫ్ టెండర్ వేసి



దాని ద్వారా ఆదాయం వచ్చే కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని వారన్నారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యదిలో సామాజిక చైతన్య యాత్రలను జిల్లాలోనే కాకుండా అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాలలో చైతన్య యాత్రలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు చాపల మారయ్య,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పామనుగుండ్ల అచ్చాలు, ఉప్పల గోపాల్, గీత కార్మిక సంఘం నాయకులు జెర్రిపోతుల ధనుంజయ, మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, అయిత గోని మల్లేష్ గౌడ్, వేముల లింగస్వామి, సొసైటీ అధ్యక్షులు నకరకంటి బిక్షమయ్య, బోయపల్లి శంకరయ్య, గుణగంటి యాదయ్య, పడసబోయిన యాదగిరి, పెద్దగాని నరసింహ, బొమ్మరగోని నరసింహ, తందార్‌పల్లి యాదయ్య, దేశిడి వెంకన్న, రామస్వామి, ఈరటి వెంకటయ్య పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య సంస్థకు అండగా ఉంటాం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య సంస్థకు తాము అండగా ఉంటామని ప్రభుత్వం తరపున వారికి కావలసినటువంటి సౌకర్యాలు అందజేసేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో వేదాద్రి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం శ్రీవైష్ణవ సేవా సమాఖ్య నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాదగిరిగుట్టలో శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య సంస్థ గత 28 సంవత్సరాలుగా అద్భుతమైన సేవలు అందిస్తుందని అన్నారు. శ్రీ వైష్ణవులకు తాము అండగా ఉంటామని వీరికి కావలసినటువంటి సేవలు అందిస్తామని అన్నారు. శ్రీ వైష్ణవులు తమకు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. యాదగిరిగుట్టలో శ్రీవైష్ణవ సేవా సమాఖ్య భవన నిర్మాణానికి తగిన విధంగా సహకరిస్తామని అన్నారు. అదేవిధంగా వారిలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు అందించేందుకు కృషి చేస్తామన్నారు. శ్రీ వైష్ణవులలో అర్హులైన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీవైష్ణవ సేవా సమాఖ్య నూతన కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శాలువాలు పూలమాలతో సత్కరించి తమ సంస్థకు కావలసిన అవసరాలపై వినతి పత్రం అందజేశారు. అంతకుముందు శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య యాదగిరి గుట్ట నూతన కమిటీ అధ్యక్షులుగా కారంపూడి నరసింహచార్యులు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ముడుంబై గిరిధర్, చింతపట్ల రంగాచార్యులు ప్రధాన కార్యదర్శిగా, ఉంద్రకొండ కిరణ్ కుమార్ ఆచార్యులు కోశాధికారిగా, మంగళగిరి చలమాచార్యులు సహాయ కార్యదర్శిగా, మరింగంటి సంతోష్ కుమార్ చార్యులు తదితరులు ప్రమాణ స్వీకారం చేయించారు. వీరిచే శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య సీనియర్ నాయకులు ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కారంపూడి నరసింహచార్యులు, ప్రధాన కార్యదర్శి ఉంద్రకొండ కిరణ్ కుమార్ చార్యులు మాట్లాడుతూ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులు మంగళ శాసనములతో శ్రీవైష్ణవ సేవా సమాఖ్య విజయవంతంగా కొనసాగుతోందని, శ్రీ వైష్ణవ సమాజానికి ఒక గొప్ప గుర్తింపు బలం చేకూరిందని అన్నారు. శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య సభ్యులు తమపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తామని అన్నారు. శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య భవనాన్ని గుట్టలో నిర్మించేందుకు స్థల సేకరణ భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య అధ్యక్షులు పి కృష్ణమాచార్యులు, యాదగిరిగుట్ట దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త బి. నరసింహమూర్తి, దేవస్థానం స్థానాచార్యులు ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, హైదరాబాద్ సేవా సమాఖ్య అధ్యక్షులు ఏవిఎల్ చార్యులు, యాదగిరిగుట్ట మాజీ ఎంఈఓ ముడుంబై జయ మోహన్ ఆచార్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిజాయితీపరుడైన ఎమ్మెల్యే రాజన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

## - మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిజాయితీపరుడైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పైన చేసిన వాక్యాలు వాస్తవం అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారతదేశంలో నేషనల్ పార్టీ అని పార్టీలో స్వయంగా నేనే 2035 వరకు ముఖ్యమంత్రి అనేది వాస్తవం కాదన్నారు. ముఖ్యమంత్రిని మార్చే బాధ్యత కేంద్రంలో కాంగ్రెస్ అధిష్టానికి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నా సొంతం, నేనే బాసుని, 2035 వరకు ముఖ్యమంత్రిని అనే పదానికి ఆనాటి నుండి నేటి వరకు ఎంతో కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు అవమానపరిచే విధంగా ఉన్నదన్నారు. అదే విధంగా ఆనాడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వాళ్ల ఒత్తిడికి తట్టుకోలేక బిఆర్ఎస్ చేరీన్నారన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆయన నియోజకవర్గంను గాలికి వదిలేసి జిల్లా వ్యాప్తంగా తిరిగి ఒక్క నియోజకవర్గ తప్ప మిగతా నియోజకవర్గాలు గెలిపించుకున్నరాని గుర్తుకు చేశారు. కానీ భువనగిరి ఎంపీ గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చి ఎమ్మెల్యే రాజన్నను మోసం చేసినారని ఆవేదన వ్యక్తం చేశారు. 2035 వరకు నేనే ముఖ్యమంత్రి అనడం అది సబబు కాదనీ తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనుకకి తీసుకొవలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజన్నకు మంత్రి పదవి ఇచ్చి తెలంగాణ రాష్ట్రం 25 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారం కొనసాగుతుందని జోస్యం చెప్పారు.

# ఆర్యవైశ్యుల రాజకీయ రణభేరి జయప్రదం చేయండి

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యుల రాజకీయ రణభేరి జయప్రదం చేయాలని చింతపల్లి ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆగస్టు 3వ తారీకు హైదరాబాదులో జరిగే ఆర్యవైశ్యుల రాజకీయ రణభేరి గురించి ఆర్యవైశ్య సంఘం నాయకులతో చర్చించారు. వందనపు ఆంజనేయులు, కొర్వి గిరి, దాచేపల్లి మధు, వంగాల రమేష్, కొర్వి రాధాకృష్ణ, కొమిరిశెట్టి వినోద్, ఆగుతోట జంగయ్య, కుంచకూరి రాము, తేరటుపల్లి కిషోర్, బచ్చు సురేష్, కొమిరిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.

# యాదాద్రి క్రాకర్స్ షాప్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామం స్టేజి వరంగల్ వెళ్లే రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యాదాద్రి ఫైర్ వర్క్స్ క్రాకర్స్ షాప్‌ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు పరశురాములు, సాయికృష్ణలకు శుభాకాంక్షలు తెలిపారు.



## అసలే ఇరుకు రోడ్డు అందులో ఫ్లెక్సీల గోల




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా జాన్‌పహడ్ రోడ్డును 100 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలని చేసిన ప్రయత్నం లో భాగంగా రాజకీయ ఒత్తిళ్లతో రోడ్డు ప్రారంభం లోనే ఇప్పటి వరకు విస్తరణ జరగక పోవడం ఒక భాగం అయితే మిగతా విస్తరణ జరిగిన ప్రాంతంలో అంతట కొలతలు ఒకే విధంగా లేనప్పటికి మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు డివైడర్‌ను ఏర్పాటు చేసిన పరిస్థితి. డివైడర్లు వేయడంతో సగాని సగం తగ్గిపోయిన రోడ్డులో తోపుడు బండ్లు, పార్కింగ్ వాహనాలతో ఉన్న సగంలో సగం ఆక్రమించగా విద్యుత్ ధీపాలు వెలిగించడం కొఓసం వేసిన స్తంహాలు విద్యుత్ వెలుగులు ఇప్పటికి రాకపోగా వివిధ వ్యాపార ప్రకటనలు, రాజకీయ ఫ్లెక్సీలు స్తంభాలకు ఏర్పాటు చేయడంతో వాహన దారులకు తీవ్ర ఇబ్బందికరంగా ప్రమాదకరంగా మారింది.కర్రలు,ఐరన్ రాడ్లతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వలన వాహనదారులకు, వాహనాలకు తగులుతూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. మున్సిపల్ అధికారులు, సిబ్బంది తరచూ అదే మార్గంలో ప్రయాణిస్తున్న విధి నిర్వహణలో అనుమతులు లేని ఈ ఫ్లెక్సీలు ప్రజలు అసౌకర్యంగా ఏర్పాటు చేస్తున్నందుకు పట్టించు కోవడం లేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే స్తంభాలకు ఉన్న ఫ్లెక్సీలను తొలగించి ప్రజలు ప్రమాద భారిన పడకుండా చూడాలని ఒక వేళ ప్రమాదం జరిగితే మున్సిపాలిటి వారిదే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## కుల వివక్ష అంటరానితనంపై పోరాటం

### - అన్నంపట్ల కృష్ణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈనెల 22, 23, 24 తేదీలలో సూర్యపేటలో జరుగు కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని యాదాద్రి భువన గిరి జిల్లా కార్యదర్శి అన్నం పట్ల కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఒక చారిత్రక అవసరంగా, ఈ సం ఘం ఏర్పడి 27 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి, దళిత గిరిజనుల జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు చట్టం చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం రాష్ట్రంలో 102 సామాజిక ప్రజాసంఘాలను ఐక్యం చేసి విశాల ఐక్య ఉద్యమం నిర్వహించి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించడం జరిగింది అని అన్నారు. కుల వివక్ష అంటరానితనం పై వేలాదిమంది కార్యకర్తలను వందలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను గుర్తించి వాటిని రూపు మాపడానికి ప్రత్యేక కమిషన్ వేయాలని సుదీర్ఘ ఉద్యమం నిర్వహించినట్టు, ఎస్సీ ఎస్టీ కమిషన్ చట్టాన్ని సాధించింది అని తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల విద్యా వసతులు మెరుగుపరచ డానికి మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని ప్రతి ఏడాది సంక్షేమ హాస్టల్ల యాత్ర నిర్వహించి విద్యార్థుల సమస్యలు వెలికి తీసి అధికార దృష్టికి తీసుకువెళ్లి మిస్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు. దళితులకు ఉచిత విద్యుత్తు కానీ కులాంతర వివాహితుల ప్రోత్సాహ కం పెంచడం గాని, దళితులకు స్మశాన వాటిక స్థలం గాని, ఇలా అనేక దశల వారి పోరాటాలు నిర్వహించి చట్టాలు తీసుకు రావడం జరిగింది అని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో అనేక కుల దురంకార హత్యలు జరుగుతా ఉన్నాయి, ఇప్పుడు న్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని మోసం చేసింది అని అన్నారు. అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా దళితులపై హత్యలు అత్యాచారాలు దాడులు చేయిస్తూ రిజర్వేషన్ తొలగించే విధంగా ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ పరం చేస్తూ రోజుకో పేజీ చొప్పున రాజ్యాంగాన్ని అంతం చేసే ప్రయత్నంలో భాగంగా పరిపాలన కొన సాగిస్తా ఉంది అని అన్నారు. ఇలా దేశంలో రాష్ట్రంలో సామాజిక ఆర్థిక దాడులకు గురవుతున్న దళితులకు అండగా ఉంటూ కెవిపిఎస్ నిరంతరం పోరాడుతుంది అని తెలిపారు. రాబోయే కాలంలో సంఘం నిర్వహించే అనేక పోరాటాలలో మేధావులు ప్రజలు భాగస్వాములు పిలుపునిచ్చారు.

### పంచాయతీ కార్మికుడి కుటుంబానికి

## రాపోలు యాదగిరి సాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : శివన్నగూడ గ్రామానికి చెందిన వాటర్ మెన్ ఇరిగి మల్లయ్య (53) ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శివన్నగూడ నీలకంఠ రామస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి మృతదేహాన్ని సందర్శించి పూలమాల అర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడ్డి 5000 రూపాయలు మృతుని కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట లింగం గౌడ్ తదితరులు ఉన్నారు.

### నేడు జరిగే కామ్రేడ్

## దొడ్డ నారాయణరావు సంతాప సభను జయప్రదం చేయండి

### - సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : నేడు చిలుకూరులో జరిగే కామ్రేడ్ దొడ్డ నారాయణరావు సంతాప సభకు సిపిఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కామ్రేడ్ దొడ్డ నారాయణరావు గొప్ప త్యాగ జీవి అని, ఆయన మరణం సిపిఐ పార్టీకి, వామపక్ష ఉద్యమానికి, పేద ప్రజలకు తీరనిలోటని అన్నారు. నారాయణ రావు స్వాతంత్ర పోరాట యోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పేద ప్రజల పక్షపాతి అని కొనియాడారు. పార్టీ ఇచ్చిన పోరాటాలు కాకుండా సామాజిక పోరాటాలు చేసిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. నారాయణరావు చిలుకూరు గ్రామపంచాయతీకి 25 సంవత్సరాలు సర్పంచిగా, ఎంపీపీగా,సింగిల్ విండో చైర్మన్‌గా, ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారన్నారు.దొడ్డ నారాయణరావు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఇదే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటరెడ్డి, లింగయ్య, వెంకన్న, సాయిలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

### - గొర్రెల దొంగతనాలను అరికట్టాలి

### - దేవునూరి బాలయ్య



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం గొర్రెల, మేకలకు సరిపడా మందులు సరఫరా చేయాలని, దొంగతనాలను అరికట్టాలని జిఎంపీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు దేవునూరి బాలయ్య, పాక జహంగీర్‌లు కోరారు. ఆదివారం మండలంలోని బొమ్మాయి పల్లి గ్రామంలో మండల ఉపాధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు పర్వతి దశరథ ఆధ్వర్యంలో సొసైటీ సమావేశం నిర్వహించగా, మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి, మాట్లాడారు. ఈనెల 22, 23 తేదీలలో రాయగిరిలోని లింగ బసవ గార్డెన్‌లో జరిగే గొర్రెల మేకల పెంపొందారుల సంఘం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నేషనల్ లైవ్ స్టాక్స్ స్కీమ్‌లో గొల్ల కురుమలకు చదువుకున్న యువతకు అవకాశం కల్పించాలని కోరారు. అవసరమైతే నిబంధనలు సడలించారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, గొర్రెల మేకలకు అవసరమైన మందులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి కడారి సత్యనారాయణ, సభ్యులు పర్వతి బాలకృష్ణ, నాగ మల్లయ్య, గుండెబోయిన స్వామి, జోగయ్య, కడారి మల్లేష్, రాసాల బాలయ్య, కొత్త మల్లేష్, పర్వతి మల్లయ్య, పర్వతి మల్లేష్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బేతెస్థ మినిస్ట్రీస్ 18వ వార్షికోత్సవం

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని ఖాసీంపేట, 4వ వార్డు సూర్యాపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ 18వ వార్షికోత్సవం బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు పాస్టర్ రాజేష్ లివింగ్ హోప్ చర్చ హైదరాబాద్ పాల్గొని దేవుని వాక్యాన్ని బోధించారు. అనంతరం పాస్టర్ సిహెచ్ శ్యామ్‌ప్రసాద్ సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ ఆంధ్ర, తెలంగాణ బిషప్ యంపిహెచ్‌యస్ మోజెస్ బెతెస్థ మినిస్ట్రీస్ జ్యోతిర్మయుడు అద్భుత స్తుతి గీతాలు పాటల బుక్ ప్రతిష్ట చేసి ప్రారంభించారు. అనంతరం వెయ్యి మంది భక్తులకు ప్రేమవిందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా మాట్లాడుతూ ఎన్నో శ్రమల మధ్యలో ఎన్నో అద్భుతాలు చేసి ఈ 18 సంవత్సరాలు కాపాడిన యేసుక్రీస్తు దేవాతి దేవునికి కృతజ్ఞతలు తెలియపర్చుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, సూర్యాపేట నియోజక వర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, పాస్టర్ గుగులోతు బాలాజీ నాయక్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ యం రూబెన్పాస్టర్, కొండేటి లాజర్, పాస్టర్ జీడి సుందర్, పాస్టర్ వరికుప్పల ముత్తయి, రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. డి.జాన్ ప్రకాష్, యడవెల్లి బిక్షం, యేసుపాదం, తీతు, పేతురు, యాకోబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జైవీర్

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు అలుగుల బ్రహ్మారెడ్డి కుటుంబ సభ్యులను నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, మరియు బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, ఆదివారం పరామర్శించారు. ఇటీవల వారి తల్లి నర్సమ్మ మృతి చెందగా ఆదివారం ఆమె చిత్రపటానికి కులమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఆంగోతు భగవాన్‌నాయక్, రాజప్రసాద్, ఎస్.పెద్దిరెడ్డి నాగిరెడ్డి రెక్కల కొండారెడ్డి రాజేందర్ రెడ్డి, అలుగుల వెంకట్ రెడ్డి, రామాంజిరెడ్డి, అలుగుల రమణారెడ్డి, ఉడుతూరు కోటిరెడ్డి మట్టారెడ్డి వెంపటి శ్రీనివాస్, కోట నాగిరెడ్డి, సజ్జల గోవిందరెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, మన్నూరు రామచందర్, గోవర్ధన్, అలుగుల కృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, చెన్ను వెంకటరెడ్డి, కోడుమూరు వెంకటరామిరెడ్డి, బచ్చు లుకేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



### తేనెపల్లి గ్రామంలో ఘనంగా

# శ్రీ కనకదుర్గా మాత దేవాలయ శిఖర ధ్వజస్తంభ పునః ప్రతిష్ట



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలోని తేనెపల్లి గ్రామంలో ఆదివారం తేనెపల్లి గ్రామ వాస్తవ్యులు తడకమళ్ళ నరసమ్మ-వీరయ్య గుప్తాల జ్ఞాపకార్థం వారి కుమారులు తడకమళ్ళ మదనేశ్వర్ గుప్తా, మహేందర్ గుప్తా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కనకదుర్గా మాత దేవాలయ శిఖర ధ్వజ ధ్వజస్తంభ పునః ప్రతిష్ట, దుర్గామాత 41 రోజుల మండల దీక్ష విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో దుర్గామాతకు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తేనెపల్లి గ్రామ భక్తులు పూనకాలతో, డప్పు చప్పుళ్లతో గాన సంకీర్తనలతో కనకదుర్గా మాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాతలు తడకమళ్ళ మదనేశ్వర్ గుప్తా, మహేందర్ గుప్తా సోదరులు మాట్లాడుతూ తమ స్వగ్రామమైన తేనెపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయాన్ని నిర్మించాలనీ దృఢ సంకల్పంతో గ్రామంలో ఆలయాన్ని నిర్మించామని కనకదుర్గామాత కృపాకటాక్షాల వల్ల తేనేపల్లి గ్రామం పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటున్నామని దుర్గామాత కృపాకటాక్షాలతో గ్రామంలో ఆలయం నిర్మించడం తమకు ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు అన్నారు. తేనెపల్లి గ్రామంలో కనక దుర్గ దేవాలయ ప్రాంగణం కీర్తనలతో భజనలతో డప్పు చప్పుళ్ళతో మార్మోగింది. ఈ సందర్భంగా కనకదుర్గా మాత ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలకు ఆలయ చైర్మన్ కుక్కడపు రాములు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో చనమల్ల కృష్ణారెడ్డి, దేవాలయ చైర్మన్ కుక్కడపు రాములు, మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, మాజీ సర్పంచ్ చనమల్ల రజిత ప్రతాపరెడ్డి, గోపిడి లక్ష్మీనరసింహారెడ్డి, వెంకట్రాంరెడ్డి, గట్టుపల్లి రవీందర్ రెడ్డి,నీలా ఆంజనేయులు, యాదవా చారి, తూటిపల్లి బిక్షం,బొమ్ము శంకర్ గ్రామ భక్తజన బృందం, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలి : గిద్దె రాజేష్



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంపుకై మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ముత్తిరెడ్డి గూడెం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి ఈనెల 22న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు సంఘం శ్రేణులు ఇతర సామాజిక పింఛన్ దారులు అధిక సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిన మాదిరిగా వికలాంగుల పెన్షన్లను 6000కు వృద్ధులు, వితంతువుల, గీతా , కార్మికుల, బీడీ కార్మికుల ఒంటరి మహిళల పెన్షన్లను 4000కు పెంచా లని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన ఉద్యమానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన సంఘం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలో ఉన్నప్పుడు మరోలా ప్రవర్తిస్తూ తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అధికారంలోకి వచ్చిన నెల నుంచే చేయూత పింఛన్లను అన్నింటిని పెంచుతామని, వికలాంగులకు అయితే ఆర్టీసీలోను ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమతవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వృద్ధులకు వితంతులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు పెంచుతానన్న పింఛన్లు పెంచకుండా పింఛన్దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయూత పెన్షన్లను అన్నింటినీ పెంచాలని, ముఖ్యంగా వికలాంగులకు 6000 తీవ్రవైకల్యం కలిగిన వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే 15000 రూపాయల పింఛన్లు ఇవ్వాలని దాదాపు వికలాంగులకు సంబంధించి 25 డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ కేంద్రంగా జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన సదస్సును విజయవంతం చేసే క్రమంలో భాగంగా, భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 22న చేయూత పెన్షన్ దారుల భువనగిరి జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నందున జిల్లాలో ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు గీతా కార్మికులు బీడీ కార్మికులు ఒంటరి మహిళలు మరియు ఇతర సామాజిక పింఛన్దారులు భారీ సంఖ్యలో తరలిరావాలని తెలిపారు. సంఘం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గడ్డం ఖాసిం, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టాప్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్



నల్లగొండ, మేజర్‌న్యూస్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నలగొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని టాప్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను హాస్పిటల్ నిర్వాహకులు, డాక్టర్ ముదాబ్బిర్ డాక్టర్ సాదియా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరికరాలతో హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్ళనవసరం లేకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నల్లగొండ పట్టణంలో అందించేందుకు హాస్పటల్లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు హాస్పిటల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. వైద్యులను ప్రజలు రోగులు, దేవుడితో సమానంగా భావిస్తారని పేద మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని వారికి శస్త్ర చికిత్సలు వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యం వారిని కోరారు. వైద్యరంగంలో ప్రజలకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులో ఉండడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్, ఫసహత్ అలీబాబా జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, డాక్టర్ దామర యాదయ్య, డాక్టర్ హనుమంతు మాలి, హాస్పటల్ యాజమాన్యం సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టా రాజ్యాంగ సీసీ రోడ్ల నిర్మాణం..

### పట్టించుకోని అధికారులు

### - బసంతపురంలో పాత సీసీ రోడ్డు పైనే కొత్త సీసీ రోడ్డు నిర్మాణం



రాజపేట, మేజర్‌న్యూస్ : పల్లెలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతుంది. కాగా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో, కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యంతో సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో పలు అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. మండలంలోని బసంతపురం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షల మంజూరు అయ్యాయి. అయితే గతంలో నిర్మించిన సీసీ రోడ్డుపైనే కొత్తగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం చేస్తుండడంతో రోడ్డు ఎత్తు పెరిగి నివాస గృహాల్లోకి వర్షం నీరు వచ్చే అవకాశం ఉందని సంబంధిత కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ఉల్లంఘించి సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ ని సంప్రదించగా గత 15 సంవత్సరాల క్రితం నిర్మించిన సీసీ రోడ్డు కావడంతో మళ్లీ నూతనంగా నిర్మిస్తున్నామని తెలిపారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : బోనాల పండుగ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ కార్వాన్‌లోనీ బోనాల పండుగలో పాల్గోని దర్బార్ మైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకునీ పూజలు ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రైతులకు వర్షాలు బాగా పడాలని, పైరు పంటలు బాగా పండాలని ప్రార్థించినట్లు తెలిపారు.